ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 14.04.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మా గాంధీ నిరూపిస్తే.... దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని బాబాసాహెబ్ అంబేద్కర్ నిరూపించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

2. రాజ్యంగ నిర్మాత డా. బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.

3. హత్యకు గురైన వారి కంటే రహదారి ప్రమాదాల్లో ఎక్కువ మంది మరణిస్తున్నారని ప్రతి ఒక్కరు రహదారి నియమాలు పాటించాలని రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి అన్నారు.

4. హై కోర్టు పేరిట ఫేక్ నోటీసులు సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై హైడ్రా అధికారులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

-------------------------------

**రేవంత్ రెడ్డి**

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మా గాంధీ నిరూపిస్తే.... దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని బాబాసాహెబ్ అంబేద్కర్ నిరూపించారని అన్నారు. దేశానికి మహాత్మా

గాంధీ, బాబాసాహెబ్ అంబేడ్కర్ రెండు కళ్లు అని రేవంత్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ ఆలోచనలను ప్రపంచం ఇప్పుడు అనుసరిస్తోందని చెప్పారు.

**బైట్ ముఖ్యమంత్రి**

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**పీటీసీ - హైదరాబాద్**

-----------------------------------

**పొన్నం**

ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనీ ఉద్యోగుల సమస్యలను సామరస్యపూర్వకంగా చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు సంబంధించిన అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని, ఈ రెండు అంశాలు తప్ప మిగతా ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలు వినేందుకు ఎల్లవేళలా తమ తలుపులు తెరిచి ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు.

ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు లేవని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు.

**జీఎస్**

------------------------------

**హైడ్రా**

కొంతమంది సోషల్ మీడియా ప్రతినిధులు హై కోర్టు పేరిట ఫేక్ నోటీసులు సృష్టించడంపై హైడ్రా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆక్రమణలు తొలగింపు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హై కోర్టుకు హాజరవ్వాలంటూ హై కోర్టు పేరిట ఫేక్

సమన్లను ప్రచారం చేయడాన్ని హైడ్రా తీవ్రంగా ఖండించింది. ఆ నోటీస్ ఫేక్ అంటూ హైడ్రా ప్రకటించింది. ఫేక్ నోటీస్ పై సైబర్ క్రైమ్ పోలీసులకు హైడ్రా ఫిర్యాదు చేసింది. హైడ్రా ఫిర్యాదుపై సైబర్ పోలీసులు విచారణ చేపట్టారు.

**జీఎస్**

---------------------------

**గవర్నర్**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఈరోజు లోక్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... ప్రతికూలతలపై మానవ స్ఫూర్తి సాధించిన విజయానికి అంబేద్కర్ జీవితం నిదర్శనం అన్నారు. దార్శనిక సంఘ సంస్కర్త, ప్రముఖ న్యాయకోవిదుడైన ఆయన న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల సాధికారతకు జీవితాన్ని అంకితం చేశారని, పేదలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు.

**జీఎస్**

-----------------------------

**మంత్రి కోమటిరెడ్డి**

అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.. ఈ వేడుకలలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టరేట్ బి చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ద్వారా దేశంలో ప్రతి ఒక్కరికి చట్టబద్ధమైన హక్కులు, విధులు కల్పించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేశారని అన్నారు.

**పీటీసీ - నల్గొండ**

**--------------------------**

**డిజిపి శివధర్ రెడ్డి**

హత్యకు గురైన వారి కంటే రహదారి ప్రమాదాల్లో అధికమంది మరణిస్తున్నారని ప్రతి ఒక్కరు రహదారి నియమాలు పాటించాలని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఈరోజు నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

**బైట్ డీజీపీ**

**పీటీసీ – నిర్మల్**

-------------------------------------

**ఆకాశవాణి అంబేద్కర్:**

**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు హైదరాబాద్ లోని ఆకాశవాణి కార్యాలయంలో ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగ ఫలాలు ఇప్పుడు ఎంతో మంది అనుభవిస్తున్నారని అన్నారు. అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఇంచార్జి డైరెక్టర్ ఆరిగ పద్మావతి, ప్రోగ్రామింగ్ హెడ్ రమేష్ సుంకసారి, వార్తా విభాగం అధిపతి ఎం.ఎస్. మహేష్ తదిరులు పాల్గొన్నారు.**

**GS/RNU/HYD**

-----------------------------

**మంత్రి దామోదర**

సంగారెడ్డి జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పాత బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ పరిషత్ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు.

**పీటీసీ - సంగారెడ్డి**

----------------------------------

**ఆది శ్రీనివాస్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ......

**బైట్ ఆది శ్రీనివాస్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-------------------------------

**అంబేడ్కర్ జయంతి**

వనపర్తిలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కుల సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రోడ్డు భద్రతా వారోత్సవంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు,విద్యార్థులు రోడ్డు నిబంధనలు తప్పక పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

**పీటీసీ – వనపర్తి**

------------------------------

**మెదక్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ తో పాటు ఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు..

**పీటీసీ – మెదక్**

-------------------------------

**కడియం**

అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో పరిమితమైన వారు కాదని, ఆయన అందరి వాడని, అన్ని వర్గాల ప్రజలకు చెందిన మహనీయుడని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు.  హన్మకొండలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

పీటీసీ - వరంగల్

-------------------------------

**మహేష్ కుమార్ గౌడ్**

అంబేద్కర్ ఆశయాల అమలులో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉందని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ రోజు గాంధీ భవన్ లో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు.

**జీఎస్**

--------------------------------

**హన్మకొండ**

అణగారిన వర్గాల  అభ్యున్నతి కోసం కృషి చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు నిరుపమానం అని, ఆయన ఆశయాల సాధనకు ముందుకు నడవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.  అంబేద్కర్ జయంతి సందర్భంగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్  వద్ద ఉన్న విగ్రహానికి, చాహత్ బాజ్ పాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**పీటీసీ  వరంగల్**

----------------------------

**అంబేద్కర్**

హన్మకొండలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా ప్రతిజ్ఞను నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్ సేఫ్టీ పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నగర వాసులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.

**పీటీసీ వరంగల్**

-----------------------------------

**జనగామ**

అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా పిలుపునిచ్చారు.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద గల విగ్రహానికి సందీప్ కుమార్ ఝా పూలమాల వేసి, ఘనంగా నివాళులు అ ర్పించారు.

**పీటీసీ - జనగామ**

-------------------------

**జగిత్యాల**

భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడిగా నిలచిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జగిత్యాల ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్ కుమార్ తదితరులు అన్నారు.

**పీటీసీ - జగిత్యాల**

------------------------------

**అంబేడ్క జయంతి**

రాజ్యంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు... అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**పీటీసీ మంచిర్యాల**

---------------------------------

**వనమహోత్సవం**

వనమహోత్సవంలో భాగంగా ఈ వర్షా కాలం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, అలాగే 2027 సంవత్సరానికి గాను ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకుని మొక్కలు పెంచాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.

పీటీసీ – నల్గొండ

-------------------------